Regd. No. H. NL. 18 విడిప్రతి 60 పైసలు శుక్రవారం 6-2-1981

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టైట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కు లిస్టులు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో దస్తావేజులు కాపీలు
తీసియివ్వబడును.
Prn. డి. సి. హరిబాబు
థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్ : 848

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 6

సూటింగుల
షర్టింగులకు
మాడరన్‌స్టోర్స్
ట్రంకురోడ్డు,
నెల్లూరు.

## అసలు అంజయ్యే వైదొలగితే

# పార్టీకి, ప్రభుత్వానికి ప్రతిష్ఠ!

మేమంటున్న మాటకాదిది; మాకొచ్చిన ఆలోచనకూడాకాదు; మాలో ఏర్పడిన అభిప్రాయంసైతంకాదు. మంత్రివర్గ వ్యవహారంలో ఏర్పడిన అనిశ్చితస్థితి, దాన్ని పరిష్కరించడంలో ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్న అశక్తత, వివశత, అభిరుచు రాష్ట్రాన్నే నవ్వులపాలు చేసిన వాతావరణం .... ఇవన్నీచూచి పార్టీ మ్యులు కూడా వ్యక్తంచేస్తున్న అభిప్రాయం ఇది. అంజయ్యే వైదొలగితే అన్ని సమస్యలు వాటంతటవే పరిష్కారమైపోతాయని వారి భావం. ఆయన వైదొలగడం వల్ల పార్టీకి, ప్రభుత్వానికి ప్రతిష్ఠ చేకూరుతుందనే దృఢాభిప్రాయం కూడా వెల్లడవుతున్నది. మూడు మాసాలలోనే అంతటి సదభిప్రాయాన్ని సంపాదించుకున్నారు అంజయ్య. దానికి ఎవ్వరేమి చేయగలరు?

మంత్రివర్గ ప్రతిష్టంభనకు కారణమేమిటి? ఎవరు? కారణమేదైనా, కారకులెవరైనా, అప్రతిష్ఠ మాత్రం అంజయ్యకే సంక్రమిస్తుంది. పదవులకులమకోవడం తీసేసేవారి విషయంలోకాని, వుంచేవారి విషయంలోకాని అంజయ్య- పి. వి. నరసింహారావుగారలమధ్య ఏకాభిప్రాయం లేకపోవడమే ఈ సమస్య అపరిష్కృతంగా వుండిపోవడానికి కారణమని అనుకొంటున్నారు. గతవర్యాయం పరిధానిఇందిరాగాంధీ అంజయ్యకు స్వేచ్ఛనిచ్చింది; ఆమె ఇచ్చిందోలేదోకాని అంజయ్యగారు దాన్ని అతిగా వినియోగించుకున్నారు: అమాంతం అరవైఒక్క మందిని మంత్రులను చేసి కూర్చున్నారు; ఆమెకు తలనొప్పి తెచ్చిపెట్టారు. అందువల్ల ఈసారి ఆమె సమస్యను అంజయ్యకు వదలిపెట్టదలచలేదు: పి. వి. తో మాట్లాడి పరిష్కరించుకోమని చెప్పింది. ఇప్పటివరకు వారిద్దరికీ కుదరలేదు, అది పరిష్కారం కాలేదు. దీన్నిబట్టి అంజయ్య అస్వతంత్రుడని తేలిపోయింది. ఆయన ఆమె విశ్వాసాన్ని కొంతవరకైనా కోల్పోయారేమోననుకోవలసివస్తున్నది.

దీని పర్యవసానంగా అంజయ్య ఒక నిర్ణయానికి వచ్చినట్లు చెప్తున్నారు. కుదింపు గిడింపులేదు. మంత్రులందరి రాజీనామాలను అంగీకరింపజేసి, కొత్తగా మంత్రివర్గాన్ని ఏర్పాటుజేసే ఆలోచనలో అంజయ్యగారున్నట్లు తెలుస్తున్నది. శనివారం (7 వ తేది) మంత్రుల రాజీనామాలను

—కొంవ 7 వ పేజీలో

భోజన ప్రియులకు భలే మంచి వార్త

నెల్లూరు నడిబొడ్డులో మంచి భోజనశాల లేదన్న కొరత ఇన్నాళ్లకు తీరుతున్నది.

పలహారాలలో పరిపూర్ణత సాధించిన
వెంకటరమణ విలాస్‌లో

త్వరలో
ప్రారంభం

భోజనశాల
ప్రారంభిస్తున్నాము.

నెల్లూరీయులకు ఇక నుంచి ప్రతిరోజూ పండుగరోజు!
ప్రతి పూటా పసందైన విందు భోజనం!!

వెంకటరమణ విలాస్
పొగతోట :-: నెల్లూరు

# తెలుగు చిత్రాలలో హాస్య పాత్రలకాలం చెల్లినట్లేనా?

తెలుగు సినిమాలలో హాస్యపాత్రల కాలం చెల్లిపోయిందా?చెల్లినట్లేవుంది, పరిస్థితి చూస్తుంటే. ఇదివరకటి చిత్రాలలో, అన్ని రసాలలోకి హాస్యరసానికి అధిక ప్రాధాన్యం. ప్రతిచిత్రంలోనూ, ఒక హాస్యపాత్ర విధిగావుండేది. కథలో వి సీరియస్ నెస్ నుంచి, బోర్ నుంచి ప్రేక్షకులకు రిలీఫ్‌గావుండేందుకు అవి ఉపకరించేవి.

రేలంగి, రమణారెడ్డి తరం, తెలుగు చిత్రసీమలో హాస్యరసానికి సువర్ణ యుగం. తమ నవ్వుతో ప్రేక్షకులను నవ్వించడమేకాదు - నవ్వులోనే ఏడ్పును మిళితం చేయగల నేర్పు వారికుండేది. జీవిత వాస్తవాలను, వాటిలోని విషాదాన్ని, నవ్వుతో మేళవించడం సామాన్యవిషయం కాదు. అసాధారణ ప్రతిభతోనే సాధ్యమయ్యే కళ అది. ఆ కోవకు చెందిన కళాకారులు రేలంగి, రమణారెడ్డి. వారు తెర మీద కనిపిస్తేచాలు- ప్రేక్షకులకు నవ్వు తన్నుకొని వచ్చేది. హీరో వున్నా, లేకపోయినా, కథ ఎంత దమ్ము వున్నదైనా, ఆ లోపాన్ని కప్పిపుచ్చి, వినోదింప చేయగల ప్రతిభ వారిలో వుండేది. అందువల్లనే, ఈ హాస్య జంటను, ఈనాటికీ మరవలేకున్నాము.

తర్వాతితరంలో పద్మనాభం, రాజబాబు ప్రధానులు. ఐతే, వీరువచ్చేటప్పటికే తెలుగుచిత్రాలలో హాస్యపాత్రల రూపురేఖలు మారిపోయాయి. ఒకమాటతో, కొంటెచూపుతో ప్రేక్షకులకు చురుకైన, సున్నితమైన హాస్యం అందించేరోజులు పోయి, కుప్పిగంతులతో, వెకిలిచేష్టలతో కృత్రిమమైన హాస్యం సృష్టించే ప్రయత్నం ప్రారంభించారు. రాజబాబుకూడా ఆ ఒరవడిలోనే పోయినా, అప్పుడప్పుడు, వల్లగింజల్లో బియ్యపుగింజమాదిరి మంచి హాస్యం ప్రదర్శిస్తుండేవాడు.

ఐతే రానురాను. మనచిత్రాలలో హాస్యపాత్రల చేయాల్సిందానికి హీరోలే పూనుకోవడం ప్రారంభించడంవల్ల, ఆపాత్రలు క్షీణించిపోతున్నాయి. ఎన్టీ రామారావు కుప్పిగంతుల స్టెప్పులలో, వెకిలిచేష్టల డ్యూయెట్లలో ఎంతహాస్యమైనా ఆస్వాదించవచ్చుకదా!

> **బూతుచిత్రాలపై దాడి— ఆరంభ శూరత్వమేనా?**
>
> బ్లూ ఫిలింలకంటె వెల్పగా బూతును చిత్రించే మళయాళచిత్రాలను టౌన్‌లో ఆడనివ్వకుండా చేయడానికి అభ్యుదయ వేదికయువతి ఆమధ్య ఒక కార్యక్రమం చేపట్టారు. అప్పుడే, ఆ చిత్రం ప్రదర్శిస్తున్న ఒక హాలు బయట ధర్నాచేయడం, దానిమీదట హాలు యాజమాన్యం ప్రదర్శనను నిలిపి వేయడంకూడా జరిగింది. ఐతే, ఇప్పుడు అదే హాలులో మళ్ళీ బూతుచిత్రాలను వరసపెట్టి వేస్తున్నారు. ఇది అభ్యుదయ వేదిక దృష్టిలో పడలేదా? లేక ఆరంభ శూరత్వంతోనే సరిపెట్టుకొన్నారా?

ఇది ఎంత దిగజారుడైనా కానివ్వండి, ఎంత వెగటు ధోరణైనా కానివ్వండి- మన నిర్మాతలకు అదే నచ్చినట్లుగా వుంటున్నది. అందువల్లనే, ఇప్పుడు ఏ రచయితా కథలో హాస్యపాత్రల సృష్టించడంలేదు- ఆ పనిని, హీరోలకే అప్పచెప్తున్నారు.

ఏదో అడపాదడపా అల్లురామలింగయ్య తప్ప, ఇప్పుడొస్తున్న చిత్రాలలో ఒక్కటంటే ఒక్క హాస్యపాత్ర చూపండి చూద్దాం! ఏమైనా, సినిమాలలో హాస్య రసాన్ని ఇల్లా నిర్లక్ష్యం చేయడం, మంచిదికాదు. హాస్య పాత్రలనుకూడా కనుమరుగుచేస్తే, ఇక తెలుగు చిత్రాలలో ఏముందని చూడాలి?

## పాలు - నీళ్లు

దాసరివారి దర్శకత్వ సింబల్సులో, పొంగినపాలు, దానిమీదచల్లే నీళ్ళు, మరీ అరిగి మొద్దుబారిన సింబల్. ఈ గొప్ప సింబల్‌ను, సింబల్‌వరకే పరిమితం చేయడం బాగాలేదనుకున్నారేమో, ఏకంగా ఆ పేరుతో ఒక చిత్రమే తీసేస్తున్నారు. 'పాలు-నీళ్ళు' చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం (నయం, సంగీతం అనలేదు) అన్నీ దాసరివారే! మోహన్‌బాబు, చలం, జయప్రద, రమాప్రభ నటీనటులు.

## జంధ్యాల చిత్రం

మాటల రచయితలలో ముఖ్యుడు జంధ్యాల, దర్శకుడుగా ఎదిగారు. ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలిచిత్రం, ముద్దమందారం విశాఖ ప్రాంతంలో షూటింగు జరుపుకుంటుందట. దీనికి రచయితకూడా జంధ్యాలే!

## మృణాల్ సేనుకు పద్మభూషణ్

గంటాయిపనంవంటి భారతీయ చిత్ర పరిశ్రమలో, తులసిమొక్కలవంటి కొద్ది

—కొరవ 11వ పేజీలో

# విదేశాలు గౌరవించిన మనవారే విస్మరించారు
# చంద్రశేఖరం ఆవేదన

మీలాంటి వాళ్ళు మా దేశంలో వుంటే ఎంత బాగుండేది.... అన్నారట, బ్రిటిష్ నాటక ప్రయోక్త నార్మన్ మార్షల్, మన చంద్రశేఖరాన్ని చూసి! ఒక కళాకారుడికి అంతకంటే గౌరవం, ప్రశంస ఇంకొకటి వుండదేమో!

దేశ విదేశాలలో ప్రదర్శనలిచ్చి, సన్మానాలు పొంది అంతర్జాతీయ నాటక రంగంలో దేశ ప్రతిష్ఠను ఆకాశమంత ఎత్తుకు పెంచిన ఆ కళాకారుడు- మన నెల్లూరీయుడైన డాక్టర్ చంద్రశేఖరం. నాటకరంగం ఆయన ప్రపంచం; నటన ఆయన జీవితం; మేకప్ కళ ఆయన తపస్సు. ఇవి తప్ప ఆయనకు వేరేలోకం లేదు; వేరే వ్యాపకంలేదు. కళతో తాను పెరగడమేకాదు- తనతో కళనుకూడా పెంచిన కళాస్రష్ట ఆయన.

ఇంతటి కళాతపస్వి తమ ఊరివాడు కావడం ఎవరికైనా గర్వకారణమే! కానీ, మన నెల్లూరీయులకు మాత్రం కాదు. ఆయనలోని ప్రతిభను, కళాతృష్ణను గౌరవించేమాట అటుంచండి-కనీసం గుర్తించడంకూడా చేయలేకపోవడం ఒక్క నెల్లూరీయులకే చెల్లింది.

తన ఇరవయ్యవపేట తొలిసారిగా నాటకరంగ ప్రవేశం చేసినతర్వాత, ఈ అరవైఏళ్ళలో చంద్రశేఖరం ఎన్నో దేశాలు తిరిగారు. చైనానుంచి ఇంగ్లండు దాకా, పోయిన ప్రతిదేశంలో వందల ప్రదర్శనలిచ్చారు; అక్కడివారిని క పుల్ని 'నవ్వించి'-ఆదరించిన సం షంతో తిరిగివచ్చారు. కానీ, నెల్లూరు మాత్రం ఒకచిన్న ప్రదర్శన ఇచ్చేందు తనకు మూడ్యయ్యేళ్ళకాలంపట్టిందని. కాలంలో కూడా తనకు గౌరవం లభింది ఇక్కడ. మనటిల్లావారే విస్మరించా

> **నెల్లూరులో 'ఫ్రీ డాక్టరు'**

దారగావుండని చంద్రశేఖరం అన్నా 1940 ప్రాంతంలో ఒక ప్ర ర్శన ఇచ్చారట-మళ్ళీ ఇన్నేళ్ళకు మొ 1 తేది సాయంత్రం టౌన్ హాల్ ప్రదర్శనచేశారు. మూడుదశాబ్దాల వకు అవకాశం కల్పించలేని నెల్లూ సాంస్కృతిక సంస్థలు, కళాకారులు పడవలసిన విషయం యిది.

నెల్లూరులో కొత్తగాపుట్టిన సాంస తిక సంస్థ- సాంస్కృతిక కళావాహి తన మొదటి ప్రయత్నంగా చంద్రశే మేకప్ ప్రదర్శన ఏర్పాటు చేసి సినిమాతప్ప, కళవేరేలేదని, సినిమా లో కళ్ళరే కళాకారులని భావించి,

—కొరవ 11వ పే





టింకూ లాంటి బాబు మీకూ వుంటే రీగల్ కావలసిందేమరి!

ఇండియ లో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు.



ఫోన్ : 445 4

సన్నకారు రైతులపాలిటి వరప్రసాదిని

మిట్సుబిషి పవర్ టిల్లర్

అమ్మకం మరియు సర్వీసుకు

— సంప్రదించండి —

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్

(ఆథరైజ్డ్ డీలర్స్)

ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు.

త్వరపడండి - సరకు వున్నంతవరకే




మెజెస్టిక్ ప్రెషర్ కుక్కర్

మొదటి వాయిదా

100 రూ

నూరు రూపాయలు కట్టం కుక్కర్ మీ స్వంతం చేసుకొనండి. మిగతాసొమ్ము అయిదు సరిసమాన వాయిదాలలో నెలసరి వాయిదాలలో చెల్లించండి

శ్రీ వెంకటరమణా స్టీల్ హౌస్

చిన్నబజారు - నెల్లూరు. ఫోన్ : 1066-140

నెల్లూరు చిత్తూరు జిల్లాల డిస్ట్రిబ్యూటర్స్ : వర్మ ఏజెన్సీస్-నెల్లూరు

# ★ నవశకానికి నాంది ★



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి



ముఖ్యమంత్రి టి. అంజయ్య

రాష్ట్ర అవతరణ రజతోత్సవ సంవత్సరంలోవచ్చిన ఈ రిపబ్లిక్ దినోత్సవం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక ప్రాధాన్యం కలది. శ్రీ టి. అంజయ్య సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మూడు నెలల స్వల్పకాలంలోనే అన్ని వర్గాల ప్రజల, ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల, సత్వరాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంది.

## - అమలు జరిగిన కొన్ని సంక్షేమ చర్యలు -

- ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం. కీ. శే. సంజయ్‌గాంధి 5 సూత్రాల కార్యక్రమం అమలు.
- రైతుల ఆర్థిక అభ్యున్నతికి వీలుగా రుణాల తిరిగి చెల్లింపు వ్యవధి పెంచారు. సకాలంలో తగినన్ని ఎరువుల సరఫరా. పంటల భీమా వంటి అనేక ప్రోత్సాహకాలు. సబ్సిడీల ద్వారా రైతులకు సర్వవిధాల సహాయం అందజేయడం.
- రైతులకు దాదాపు రూ. 90 కోట్ల విలువైన రాయితీలు.
- మీటరు ఛార్జీల పద్ధతికి బదులుగా అశ్వికశక్తి (హార్స్ పవర్) ప్రాతిపదికపై ఏక మొత్తం రేట్లలో రైతుల విద్యుచ్ఛక్తి ఛార్జీల విధింపు.
- చక్రవడ్డీ విధించరాదని సహకార పరపతి సంఘాలకు ఆదేశం.
- 60 సంవత్సరాలు పైబడిన వయస్సుగల వ్యవసాయ కూలీలు, అనాథలకు పింఛను పథకం.
- 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట గల రైతులకు భూమి శిస్తు చెల్లింపు నుంచి మినహాయింపు.
- గ్రామాలకు రోడ్లు, గ్రామీణ నీటి సరఫరా, బలహీనవర్గాలకు ఇళ్లు, సామాజిక సేద్యపు నీటి బావుల నిర్మాణం, పనికి ఆహారం పథకాలు మొదలైన సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాల అమలు.
- కరువు నివారణ సహాయక చర్యల నిమిత్తం రు. 27 కోట్ల కేటాయింపు
- సత్వర అధిక విద్యుదుత్పాదనకు వీలుగా అనంతపురం జిల్లాలో 40 కె. వి. ల కొత్త జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, 100 శాతం గ్రామీణ విద్యుదీకరణ పథకంలో మరో మూడు జిల్లాలు చేర్చడం, మెదక్ జిల్లాలో అప్పుడే నూరుశాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కావడం గమనార్హం.
- ఎన్. జి. ఓ. ల సంక్షేమానికి రాయితీలు.
- అవినీతిని అంతమొందించి, నిష్కళంక పరిపాలన ఏర్పాటుకు చర్యలు.
- అన్ని స్థాయిలలో పౌర సంఘాల ఏర్పాటుతో సహా, అనేక చర్యల ద్వారా అత్యవసర సరుకుల పౌర పంపిణీ పద్ధతిని క్రమబద్ధం చేయడం.
- రాష్ట్ర సమైక్యతా మండలి ఏర్పాటు, ఇటువంటి మండలిని ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్.
- స్కాలర్‌షిప్పుల మంజూరి, హాస్టళ్లలో ప్రవేశ అర్హతల నిమిత్తం షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడినతరగతుల విద్యార్థుల ఆదాయ పరిమితిని రూ. 6000/- నుంచి రు 12,000/- లకు పెంపుదల.
- వచ్చే ఐదు సంవత్సరాలలో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి వీలుగా రు. 260 కోట్ల ప్రణాళిక అమలు.

ఈ రిపబ్లిక్ దినోత్సవం నాడు మనమంతా బడుగువర్గాల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదాం.

ఆంధ్రప్రదేశ్ సమాచార పౌరసంబంధశాఖ హైదరాబాద్. Letter No. 2186/Advt 1/C 3-81-[1]

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)